క్లుప్తంగా

పనుల పరిశీలన

వీరబల్లి: మండలంలోని యడబల్లిలో వెలసిన గంగా భవానీ ఆలయ నిర్మాణ పనులను మాజీ హైకోర్టు న్యాయమూర్తి సివి నాగార్జున రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేయుటకు తనవంతు కృషి చేస్తామని తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షుడు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, సుభోద్‌రెడ్డి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

గాలివీడు: పూజారివాండ్లపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ కానాల బయ్యారెడ్డిని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. 2010లో ఆర్మీలో చేరిన బయ్యారెడ్డి ఇటీవల పదవీ విరమణ పొందారు. దీంతో గ్రామస్థులు ఆయనను ఘనంగా సత్కరించారు. పలువురు బయ్యారెడ్డి సేవలపై మాట్లాడారు.

పక్కా ప్రణాళికతో పనులు

రామాపురం: పక్కా ప్రణాళికతో సిబ్బంది విధులు నిర్వర్తించాలని మండల అధికారి పెంచలయ్య తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026–27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులపై ప్రణాళిక రూపకల్పనకు శుక్రవారం గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లడుతూ మండలంలో ప్రతి ఉపాధి కూలీ పనులు చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఏ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజంపేట రూరల్: మండల పరిధిలోని తాళ్ల పాక సబ్ స్టేషన్, మునక్కాయలపల్లి ఫీడర్ లైన్ నందు శనివారం మరమ్మత్తులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నార్త్ ఏఈ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. మునక్కాయలపల్లి, కొండారెడ్డి కాలనీ, మన్నూరు, బెస్త కాలనీలతో పాటు పరిసర ప్రాంతాలలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వరి పొలాల పరిశీలన

సుండుపల్లె: మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో వరి పొలాలను జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి పి.రామకృష్ణరాజు, శాస్త్రవేత్త డా.పీరా సాహెబ్ శుక్రవారం పరిశీలించారు. వరి పంటలో అగ్గి తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉందని, దానిని తగ్గించేందుకు రైతులు వరిలో కాలిబాటలు తీయాలని, సూచించిన మేరకే పురుగుమందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

రైల్వేకోడూరు అర్బన్ : రైల్వేకోడూరు పట్టణానికి చెందిన పేరూరి శివకు వైద్యం చేయించుకునేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో శివకు రెండెకాళ్లు చచ్చుపడిపోయాయి. వ్యాయామ చికిత్సకు రూ.1.5 లక్షలు అవుతుందని తెలియడంతో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తన సొంత నిధులు రూ.15వేలు మండల నాయకులు సీహెచ్. రమేష్ , మండలనాగేంద్ర ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

రాయచోటి టౌన్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు రాయచోటి ఎంపీడీవో అరుంధతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు హాజరై అభివృద్ధి పనులపై చర్చించాలని తెలిపారు. ఉదయం 10 గంటలకు రాయచోటి మండల సభాభవనంలో నిర్వహిస్తామన్నారు.

ఉప సర్పంచ్‌కు సన్మానం

పెనగలూరు: మండలంలోని వినాయకనగర్ వాసులు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయపూజరెడ్డిని గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం వినాయకుని ఆలయానికి రూ. 5,00,116లు విరాళం జయపూజ రెడ్డి ప్రకటించారు.

దొడ్డదారిన అధికారంలోకి వచ్చిన బీజేపీ



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

రాయచోటి జగదాంబసెంటర్: బీజేపీ ప్రభుత్వం ఓటును దొంగలించి దొడ్డదారిన అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. రాయచోటి పట్టణంలోని రాయుడు కాలనీలో గడప గడపకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఓటరు జాబితాను తమకు అనుకూలంగా మార్చుకుని బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణ అధ్యక్షుడు షేక్‌బాబాసర్దార్, డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా, మన్సూర్‌ఆలీ, దర్బార్ బాషా, చెన్నకృష్ణ, మహిళా అధ్యక్షురాలు సృజన, నాగార్జున, సల్మాన్, షబ్బీర్, నాయకులు మహబూబ్‌ఆలీ, రెహనా, రెడ్డమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

విజయమీయువమ్మా.. విజయదుర్గా మాత

రాయచోటి: రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో విజయమీయువమ్మా దుర్గామాత అంటూ భక్తులు వేడుకున్నారు. పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శమీపూజ చేసి అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు.రాయచోటి పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలలో అమ్మవారి పూజలు, అలంకరణ, భక్తుల సందర్శనలతో ఆలయాలు కళకళాడాయి. రాజంపేటలో తొగట వీట క్షత్రీయులు జ్యోతులు పట్టి ఊరేగించగా.. మారెమ్మ భక్తులు కట్టిన చాందిని బండి ఆకర్షణగా నిలిచింది.

రాయచోటి టౌన్: వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన భద్రకాళీ అమ్మవారికి రాష్ట్ర రవాణ, క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లి సతీసమేతంగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి పూజలు నిర్వహించి శమీదర్శన శోభాయాత్ర నిర్వహించారు. వసంతోత్సవం ఆనందోత్సవాల మధ్య సాగింది.

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని జాంద్రపల్లెలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, జడ్పీటీసీ రమాదేవి, మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, రవిరెడ్డిలతో కలిసి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.

గాలివీడు: నడింపల్లి గ్రామానికి చెందిన కొంగ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు నరేంద్ర ,వెంకటేశ్వర్లు, రాజశేఖర్ రూ.46 వేల విలువజేసే 2 అడుగుల ఆసర్ల గంగమ్మ పంచలోహ విగ్రహాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.



పునగలూరు: దుర్గమ్మతల్లికి ప్రత్యేక పూజలు

నందలూరు: కన్యకా పరమేశ్వరిదేవికి ఎంపీపీ మేడ విజయభాస్కర్‌రెడ్డి పూజలు జరిపారు. అమ్మవారి విగ్రహాన్ని గీతా మందిరం వరకు ఊరేగించారు.

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లిలో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరీదేవిని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాధరెడ్డి దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనను సత్కరించారు. అయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో డోలాధిరోహణ దేవిగా అలంకరించి గ్రామోత్సవం జరిపారు. సాయంత్రం అమ్మవారికి శమీ వృక్ష పూజ నిర్వహించారు.రాత్రి అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.

రైల్వేకోడూరు అర్బన్: రైల్వేకోడూరులో పలు ఆలయాలలో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో కాళింగమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించినారు.



రైల్వేకోడూరు అర్బన్: కాళింగమర్ధిని అలంకారంలో అమ్మవారి దర్శనం

చిట్వేలి: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో యువకులు వసంతాలు చల్లుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. రాత్రి అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు.



ఒంటిమిట్ట: డోలాధిరోహణ అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి

లక్కిరెడ్డిపల్లి: పాలతల మల్లేశ్వరస్వామిని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి కృపతో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.



జాంద్రపల్లిలో రాజరాజేశ్వరీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాజంపేట టౌన్: వాసవీ మాతను ఊరేగిస్తున్న భక్తులు



సంబేపల్లి: నల్లగంగమ్మ ఆలయంలో నృత్యం



రాయచోటి టౌన్: వసంతోత్సవంలో యువకుల ఆనందోత్సాహం



చిన్నమండెం: ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళల చెక్కభజన



రాయచోటి టౌన్: వీరభద్రస్వామి సన్నిధిలో మంత్రి మండిపల్లి దంపతులు



నందలూరు: అమ్మవారిని దర్శించుకున్న ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి



నందలూరు: శమీ దర్శనం కార్యక్రమంలో ఎంపీపీ మేడ విజయభాస్కర్‌రెడ్డి

లౌకిక వాదం పరిరక్షణకు పోరాడాలి

రైల్వేకోడూరు అర్బన్: మతోన్మాదం, లౌకికవాదం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని పోరాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌చంద్రశేఖర్ పేర్కొన్నారు. టోల్‌గేట్ వద్ద గాంధీ విగ్రహానికి గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరూ పాటు పడాలని తెలిపారు. అనంతరం పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు మహాత్ముడికి నివాళులర్పించారు.

అహింసా మార్గంలో నడవాలి

చిట్వేలి: గాంధీజీ నడిచిన అహింస మార్గంలో అందరూ నడవాలని ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు పిలుపునిచ్చారు. చిట్వేలి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల నుంచి పాతబస్టాండు వరకు ప్లకార్డులు చేతబూని స్వచ్ఛత పక్వాడా నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



చిట్వేలిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గాంధీ జయంతి

సిద్దవటం: మండలంలోని భాకరాపేట ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో గురువారం మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ కె.వెంకట్‌రెడ్డి ముందుగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సాధనలో గాంధీ త్యాగాల గురించి వివరించారు. రాజశేఖర్, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన

గాలివీడు: జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దారు భాగ్యలత, ఏవో గౌతమి తెలిపారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం శుక్రవారం గాలివీడులో నిర్వహించారు. ముందుగా స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి ట్రాక్టర్ ర్యాలీ చేపట్టి కరపత్రాలు రైతులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డీజిల్ ఇంజిన్లు, ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు వంటి వ్యవసాయ సామగ్రిపై జీఎస్టీ తగ్గించారని తెలిపారు. స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, హ్యాండ్ స్ప్రేయర్ పరికరాలపై 12 నుంచి 5 శాతానికి, సూక్ష్మ పోషక పదార్థాలపై 18 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గించారని తెలిపారు.

చిన్నమండెం: మండలంలోని అన్ని పంచాయతీలలో జీఎస్టీపై శుక్రవారం గ్రామసభలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్లు, డ్రిప్ పరికరాలు, బయో ఫెస్టిసైడ్స్, డ్రోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలపై 12 శాతం నుంచి 5 శాతం తగ్గించారని పోస్టర్లు, ట్రాక్టర్ ర్యాలీ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చిట్వేలి: నక్కలపల్లిలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ జీఎస్టీపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ సామగ్రి కొనే రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరిగే అవకాశముందన్నారు. ఎవరైనా అధికరేట్లకు అమ్మితే 1915కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్, చంద్ర మోహన్, ఓబయ్య, భాస్కర్, జయలత పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ సృష్టే లిక్కర్ స్కాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

రాయచోటి అర్బన్: తెలుగుదేశం నాయకులు లేని లిక్కర్ స్కామ్ తయారుచేసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పైన తప్పుడు కేసులు పెట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ అన్నారు.రాయచోటిలో మీడియాతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 18 కేసుల్లో నిందితుడిగా ఉన్న చంద్రబాబును కూటమి నాయకులు నాయకుడిగా పెట్టుకున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్, మద్యం కుంభకోణం, సైబర్ నెట్‌వర్క్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక కుంభకోణం, భూమి కుంభకోణం ఇలా ఎన్నో కేసుల్లో స్టే తెచ్చుకొని బెయిల్‌తో బయట తిరుగుతున్నారని పేర్కొన్నారు. దేశంలోనే అత్యధిక కేసులు కలిగిన నాయకులలో మూడో స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి కుటుంబాన్ని, ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా నిస్సిగ్గుగా తమ పచ్చ ఛానల్ ద్వారా, పచ్చ పత్రికల ద్వారా జరిగినట్టు సృష్టించుకుని ప్రచారం చేసుకుంటూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్, సుగవాసి శ్యాంకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిబ్యాల విజయభాస్కర్

మురుగు పరుగు



రాయచోటి మున్సిపాల్టీ పరిధిలోని లోని జాతీయ రహదారిపై మురుగు నీరు ప్రవాహం ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తోంది. స్తూ దుర్గంధం వెదజల్లుతుండడంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. రెసిడెన్సీ హోటల్స్, మద్యం దుకాణాలు, వ్యాపార సముదాయం అధికంగా ఉన్న ప్రాంతం కావడంతో ఈ మార్గంలో ఎక్కువమంది ప్రయాణం చేస్తారు. నీరు చాలా రోజులుగా నిల్వ ఉండడంతో 1.5 కిలోమీటర్ల మేర చెత్త చేరి ముక్కుపుట్టలదిరేలా కంపు కొడుతోంది. కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

– రాయచోటి

వార్డు స్థాయి నుంచి వైఎస్సార్‌సీపీని బలోపేతం చేద్దాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి అర్బన్: వార్డు, గ్రామ స్థాయి నుంచి వైఎస్సార్‌సీపీ కమిటీలను బలోపేతం చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మున్సిపల్ పరిధిలోని నాలుగు, మూడో వార్డుల కౌన్సిలర్లు హరూన్ బాషా, అల్తాఫ్ నివాసాల్లో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి కార్యకర్తలకు శ్రీకాంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు కమిటీలు వేయాలన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలే పాలన సాగిస్తారని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, కమిటీల నిర్మాణం బాగా జరిగినప్పుడే మరింత మంది భాగస్వాములవుతారని అన్నారు. సంక్రాంతికి పార్టీ గుర్తింపుకార్డులు అందజేస్తారని, అంతా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. కన్నెర్ర చేస్తే వైఎస్సార్‌సీపీలో భయపడేవారెవరూ లేరన్నారు. గతంలో యువతను రెచ్చగొట్టకుండా, అభివృద్ధే ధ్యేయంగా పనిచేశామని అన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడగానే తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. వంద ఎకరాల భూములను సేకరించి ఇచ్చినా పీజీ కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్లు పిలిచామని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫయాజుర్‌రెహమాన్, నవాజ్, జాఫర్ అలీ ఖాన్, రియాజుర్ రెహమాన్, పల్లపు రమేష్, శ్రీనివాసులురెడ్డి, రామచంద్రారెడ్డి, ఇర్షాద్, అన్నాసలీం, ఖలీల్‌బేగ్, ఖాదర్‌వలి, నవాజ్ క్రిష్, ఇంతియాజ్, అశోక్, నాగేంద్రనాయక్ చౌహాన్, బాషా, మస్తాన్, కొలిమిఅసద్, ఇనాముల్లా తదితరులు పాల్గొన్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

రైతులు, ప్రజలతో మమేకం

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని పర్వతరెడ్డిగారిపల్లిలో దుర్గమ్మ అమ్మవారికి శ్రీకాంత్‌రెడ్డి పూజలు జరిపారు. అనంతరం అక్కడి రైతులు, ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలఅ పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, రైతులు కష్టాలు పడుతుంటే రైతు భరోసా ఇవ్వక పోగా, పాల ధరలు తగ్గించి అన్యాయం చేశారన్నారు. ప్రజకు ఏ కష్టం వచ్చినా తాము తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గజేంద్రరెడ్డి, వల్లీ సాహెబ్, శంకర్‌నాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, మహేంద్రబాబు, రమేష్, ఫయాజ్, మహమ్మద్ రఫీ, ప్రసాద్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రామాంజులు, మస్తాన్, శ్రీనివాసులు, ఓబుల్ రడ్డి, గోపాల్ రెడ్డి, సుభాన్, అంజి, సుబ్బరాయుడు, శ్రీను, గంగయ్య, శ్రీనాథ రెడ్డి, చంద్ర, ఓబుల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మృతులకు సంతాపం

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని మేడిమాకుల గుంతకు చెందిన బాబయ్య కుమారుడు ముబారక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబీకులను శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కోనంపేటకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త దుగ్గనపల్లి షౌకత్‌అలీ తల్లి ఇమామ్‌బీని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గజేంద్రరెడ్డి, అంపాబత్తినరమేష్, రాఘవ, ఫయాజ్, నరసింహారెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

సంబేపల్లి: వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుంచపు సుధాకర్ కుటుంబీకులను శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. కార్యకర్త కుటుంబానికి అండగా వుంటామని భరోసా చ్చారు. కార్యక్రమంలో ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, చిదంబర్‌రెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రవీంద్రనాయుడు, నారాయణ, రవితేజ, మహేంద్ర పాల్గొన్నారు.


దేవిడ్ రెడ్డి సేవలు మరువలేనివి

రాయచోటి అర్బన్: ప్రముఖ సంఘ సేవకుడు దేవిడ్ రెడ్డిని కోల్పోవడం బాధాకరమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రవి హాల్ సమీపంలోని బేతల్ కాలనీచర్చిలో నిర్వహించిన డేవిడ్ రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డేవిడ్ రెడ్డి ఆయన ఆశయాలు నెరవేర్చేందుకు వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, పాలైరెడ్డి, జోసఫ్రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బిజీబిజీ

గాలివీడు: మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండలంలో బిజీబిజీగా గడిపారు. రాష్ట్ర సోసియల్ మీడియా కో కన్వీనర్ వెంకటరెడ్డి వివాహానికి హాజరయ్యారు. కార్యక్రమంలో జల్లా సుదర్శన్ రెడ్డి, ఆవుల నాగభూషన్‌రెడ్డి, యదుభూషన్‌రెడ్డి, ఎస్.ఖాదర్‌మోద్దీన్, బండిచిన్నరెడ్డి, రమేష్‌రెడ్డి, వెంకటాద్రి, వల్లెపు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

దళితవాడకు దారి ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఎందుకు?



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

గాలివీడు: అరవీడు పరిధిలోని అలకాన్ చెరువు హరిజనవాడకు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. దళితవాడ ప్రజలతో కలిసి మట్టి రోడ్డుపై కూర్చొని ఆయన శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల గడిచినా అలకాన్ చెరువు హరిజనవాడకు రహదారి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో రహదారి నిర్మిస్తామని హామీలిస్తూ ఓట్లు వేయించుకుని, తరువాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అత్యవసర వైద్య సేవలందక, సరైన రవాణా మార్గం లేక అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోకపోవడం దురదష్టకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షజిల్ అహ్మద్, బాబా ఫక్రుద్దీన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం వాయిదా

రాయచోటి టౌన్ : రాయచోటిలో శుక్రవారం నిర్వహించాల్సిన వాహనాల వేలం పాట వాయిదా వేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా రవాణశాఖ అధికారి ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాట నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఎంపీని కలిసిన మాజీ ఎమ్మెల్యేకొరముట్ల



ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన నాయకులు



ఎంపీతో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే

రైల్వేకోడూరు అర్బన్: బెయిల్‌పై విడుదలైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, కొరముట్ల మాట్లాడుతూ తప్పుడు కేసులకు భయపడేది లేదని, చివరకు న్యాయం, చట్టం గెలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తాం

సుండుపల్లె: వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని మండలంలోని మడితాడు గ్రామస్తులు శేఖర్‌రెడ్డి, చంద్రానాయక్, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్‌నాయక్, తదితరులు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని తిరుపతిలోని ఆయన స్వగృహంలో శుక్రవారం వారు కలిశారు. గ్రామ సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించారు. సుబ్రహ్మణ్యంరెడ్డి, వడ్డి చెంగల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి

నందలూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి కోరారు. మండల అభివృద్ధి కార్యాలయ సభా భవనంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, ఉపాధి, డ్వాక్రా, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించారు. నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు తీర్మానం ఇవ్వకపోవడంతో ఇతర పంచాయతీలలో ఆ పనులను చేపట్టాల్సి వస్తోందని ఎంపీటీసీలు పంచాయతీ సెక్రటరీని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సర్పంచ్, సెక్రటరీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణన్, తహసీల్దార్ అమరేశ్వరి, సర్పంచులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చూడండి

పుల్లంపేట: మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ ముద్దాబాబుల్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుంచి నివేదికలు తీసుకొని బోరు మరమ్మతులు, డీపెనింగ్, మోటారు రిపేర్లు ఉంటే వెంటనే చేయించాలని సూచించారు. ఎఈ కార్యక్రమంలో ఏఈ దినేష్, శ్రీధర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.